# గీతంలో విజయవంతంగా ముగిసిన 'గస్టో'

**విజేతలకు ట్రోఫీలు, పతకాలు, ప్రశంసా పత్రాల**

**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని స్పోర్ట్స్ డైరెక్టరేట్ నిర్వహించిన అంతర్ విశ్వవిద్యాలయవార్షిక క్రీడా ఉత్సవం, గస్టో 2025, క్రీడాతత్వం, సమష్టికృషి, అజేయమైన క్రీడా స్ఫూర్తితో విజయవంతంగా ముగిసింది. ఇది కేవలం ఒక క్రీడా పోటీలుగానే కాక, ఓర్పు, ఐక్యత,అవిశ్రాంతంగా రాణించాలనే తపనల పండుగగా సాగింది. ఉత్కంఠభరితమైన ప్రారంభ మ్యాచ్ నుంచి ఉత్సాహభరితమైన చివరి క్షణాల వరకు,టోర్నమెంట్ అద్భుతమైన విన్యాసాలు, ఉత్కంఠభరితంగా ఆటలను ప్రదర్శించడమే గాక,ఇందులో పాల్గొన్న వారందరిపై చెరగని ముద్ర వేసింది.గస్టో అంటే కేవలం గెలవడం, లేదా ఓడిపోవడం కాదని, ఇది పట్టుదల, స్నేహం, క్రీడల ద్వారా జీవితంలోని గొప్ప పాఠాలను నేర్చుకోవడంగా నిర్వాహకులు అభివర్ణించారు. జీవితంలోని ప్రతి రంగంలోనూ బృంద కృషి, అంకితభావం, క్రీడా స్ఫూర్తి యొక్క విలువలను ముందుకు తీసుకెళ్లాలని వారు అభిలషించారు. ఇది విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, బీటెక్ తొలి ఏడాది సమన్వయకర్త డాక్టర్ పి.త్రినాథరావు, క్రీడల డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం.నారాయణ



రావు చౌదరి, మేనేజర్ తపస్వి తదితరులు విజేతలకు క్రీడా ట్రోఫీలు, పతకాలు, ప్రశంసా పత్రాలను అందజేశారు.
బ్యాండ్మింటన్ (డబుల్స్) విజేత కేఎల్ యూ–హైదరాబాద్, రెండో స్థానం గీతం బాస్కెట్ బాల్ (పురుషులు) విజేత మహీంద్రా విశ్వవిద్యాలయం, రెండో స్థానం గీతం కబడ్డీ (మహిళలు) విజేత గీతం, రెండో స్థానం ఎంఆర్ సీఈటీ కబడ్డీ (పురుషులు) విజేత ఎంఎల్ఆర్ఎటీ, రెండో స్థానం గీతం టేబుల్ టెన్నిస్ (పురుషులు–సింగిల్స్) విజేత ఎం–సీఈటీ, రెండో స్థానం శ్రీనిధి టేబుల్ టెన్నిస్ (పురుషులు–డబుల్స్) విజేత ఎం–సీఈటీ, రెండో స్థానం గీతం టేబుల్ టెన్నిస్ (మహిళలు–సింగిల్స్) విజేత అవినాష్ కళాశాల, రెండో స్థానం కేఎస్ఆర్ యూహెచ్ఎస్



త్రోబాల్ విజేతగీతం, రెండో స్థానం మహీంద్రా విశ్వవిద్యాలయం వాలీబాల్ విజేత ఎంఆర్ సీఈటీ, రెండో స్థానం గీతం క్రికెట్ విజేత ఎస్ఆర్ సీఈటీ, రెండో స్థానం వీజేఐటీ ఫుట్ బాల్ (పురుషులు) విజేత మహీంద్రా విశ్వవిద్యాలయం, రెండో స్థానం గీతం ఈ కార్యక్రమాన్ని విద్యార్థిని ఓంకారిణి పాండే సమన్వయం చేశారు. గజ్జె – 2025ని మరపురాని అనుభవంగా మార్చడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. గస్టో 2026ను మరింత ఉన్నతంగా, సాటిలేని ఉత్సవంగా, క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించే సిసలైన వేదికగా నిలపాలని ఆమె అభిలషిస్తూ, ఈ వేడుకలను ముగించారు.

# అదుపుతప్పి విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ను డీ కొన్న టాటా ఏసి...

**బారీగా తప్పిన ఆస్తి,ప్రాణ నష్టం....**

**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** టాటా ఏసి వాహనం అదుపుతప్పి విద్యుత్ ట్రాన్స్ఫారాన్ని ఢీకొనడ%శీ%తో రెండు స్తంభాలు విరిగి కింద పడడంతో పెద్ద ఎత్తున మంటలు చిన్నరేగాయి. ఈ ఘటన మనోహరబాద్ మండల పరిధిలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామ శివారులో శనివారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం పిట్టల వాడ చెందిన ఇద్దరు వ్యక్తులు షికారుకు వెళ్లి వస్తుండగా వాహనం అదుపుతప్పి ట్రాన్స్ఫర్ ని ఢీకొరణంతో రెండు విద్యుత్ స్తంభాలు నేల కోరిగాయి దీంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి చుట్టుపక్కన వ్యవసాయ పొలాల వరకు



మంటలు వ్యాపించాయి. కాగా ఇందులో ఎటువంటి ప్రాణహాని జరగకపోవడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు.ఘటన స్థలాని



కి చేరుకున్న విద్యుత్ అధికారులు లైన్ కట్ చేసి మారమ్మత్తు పనులను ప్రారంభించారు

# సి పి ఐ అంతర్జాతీయ మహిళ దినోత్సవం వేడుకలు

**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:**సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోసమాజ పాత్రలో మహిళల ప్రాధాన్యత ఎక్కువగా ఉంటుందని మహిళల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీటవేయాలని మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఆర్. లక్ష్మి అన్నారు.శనివారం సదాశివపేటలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని రంగాల్లో మహిళలు దూసుకుపోతున్నారని మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా ఉన్నత ఉద్యోగాల్లో ఇంకా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలకు సమానాత్వం కోసం మహిళలు పోరా డి మార్చి 8న మహిళలు తమ హక్కుల ను సాధించుకున్నామన్నారు. మహిళలపై జరుగుతున్న ఆగాహిత్యాలపై ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలని నిందితులకు కఠిన శిక్షలు అమలు చేసి మహిళలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. మహిళలు లేనిదే సమాజం లేదని, ఆధునిక యుగంలో మహిళలు మరిన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకుడు తాజోద్దీన్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి శంకరప్ప, సాధాక్ అలీ మహిళ



సమాఖ్య నాయకులు రజినీ అశ్వినీ, లత రాజమ్మ లక్ష్మి, మాధవి తదితరులు ఉన్నారుసమాజ పాత్రలో మహిళల ప్రాధాన్యత ఎక్కువగా ఉంటుందని మహిళల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీటవేయాలని మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఆర్. లక్ష్మి అన్నారు. శనివారం సదాశివపేటలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని రంగాల్లో మహిళలు దూసుకుపోతున్నారని మహిళలు రాజకీయంగా ఆర్థికంగా ఉన్నత ఉద్యోగాల్లో ఇంకా



ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలకు సమానాత్వం కోసం మహిళలు పోరా డి మార్చి 8న మహిళలు తమ హక్కుల ను సాధించుకున్నామన్నారు. మహిళలపై జరుగుతున్న ఆగాహిత్యాలపై ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలని నిందితులకు కఠిన శిక్షలు అమలు చేసి మహిళలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. మహిళలు లేనిదే సమాజం లేదని, ఆధునిక యుగంలో మహిళలు మరిన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకుడు తాజోద్దీన్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి శంకరప్ప,సాధాక్ అలీ,మహిళసమాఖ్య నాయకులు రజినీఅశ్వినీ, లత రాజమ్మ, లక్ష్మి, మాధవి తదితరులు పాల్గొన్నారు

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి నిర్మలారెడ్డి

**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీమాణిక్యం:**మహిళలు అన్ని రంగాల్లో ముందుండి రాణించాలని టీజీ ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మల రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐఎంఏ ఆధ్వర్యంలో సంగారెడ్డిలో ర్యాలీ శనివారం నిర్వహించారు.ఆమె మాట్లాడుతూ వైద్యులు అనే కాకుండా ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.వైద్యులు అందరు కలిసి సంగారెడ్డి వైద్యశాలలో ర్యాలీ నిర్వహించగా ప్రజలకు అంతర్జాతీ య



మహిళా దినోత్సవం సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలు

పుతూ మహిళలందరూ ముందుండి అన్ని రంగాల్లో రాణించాలని ఆమె తెలిపారు. ప్రతి విషయంలోనూ వైద్యుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. సమస్యలు చిన్నవైన పెద్దవాటిగా తీసుకొని ప్రజల ముందుండి పోరాడి మహిళలు అనేక రంగాల్లో వ్యాపారవేత్తలుగా మంచి ఉద్యోగస్తు లుగా ఎదగాలని ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షు డు డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ సురేష్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ సురేష్ డాక్టర్ శ్రీధర్ పాల్గొ డాం జరిగింది.

# బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం:**సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మల్కాపూర్ శివారులోని బ్రహ్మకుమారి ఈశ్వర్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి మాట్లాడుతూ, మహిళలు ప్రస్తుతం అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు.అన్ని రంగాలు అంటే వ్యాపారం గాని ఇతర చిన్న చిన్న రాజకీయ వేత్తలుగా ఎదుగుతూ అనేక పరిశ్రమల్లో మహిళలు ప్రతినిత్యం వహిస్తున్నారని ఆమె తెలిపారు. చదువుతోపాటు ఉద్యోగాల్లో కూడా మహిళలు ముందుండి రాణిస్తున్నారని ఆమె తెలిపారు. సమావే



శంలో భరోసా కేంద్రం కోఆర్డినేటర్ దేవలక్ష్మి. అలాగే ఎంఎన్ఆర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత పాల్గొన్నారు. బ్రహ్మకుమారి వంటి విశ్వవిద్యాలయాలు ఉండడం మహిళా దినోత్సవం సందర్భంగా వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రశాంతమైన వాతావరణంలో సుదీర్ఘమైన ధ్యానం చేసుకునే అవకాశం ఉంటుందని ఎమ్మెన్నార్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ సునీత తెలిపారు.మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి మహిళలను అన్ని రంగాల్లో ముందు తీసుకెళ్లడానికి బ్రహ్మకుమారి సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలు జరిగినందుకు ఆనందంగా ఉందని వారు తెలిపారు.

# నాగపూర్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు

**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం:**సంగారెడ్డి మండలం నాగపూర్ పంచాయితీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మహిళలకు వివిధ రకాల పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యురాలు సునంద మాట్లాడుతూ, అమ్మ కడుపులో పసిగుడ్డుగా ఉన్నప్పటి నుంచి పండంటి బిడ్డగా భూమి మీదకు వచ్చేవరకు బుడిబుడి అడుగులు వేసే వయసు నుంచి చేతి కర్ర సాయంతో చివరి మజిలీ చేసేదాకా. ఆడబిడ్డకు ప్రతి అడుగులో అండగా



ఉంటూ ఆర్థిక ప్రగతి చైతన్యా కంటికి రెప్పలా కాపాడుకోస్తూ ఆత్మీయ భరోసానిచ్చిన సంక్షేమ పాలనలు మహిళా శక్తికి వందనాలు అని ఆమె మాటల్లో తెలిపారు. ఈ సమావేశంలో మహిళా సమైక్య సభ్యులు కవిత, భారతమ్మ, లక్ష్మి, మంజుల, ఫీల్డ్ అసిస్టెంట్ దివాకర్ పాల్గొన్నారు

# మహిళా దినోత్సవం సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం...





**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురకరించుకుని మనోహరబాద్ మండల వ్యాప్తంగా మహిళలలను సత్కరించి వారి సేవలనుకొనియాడారు.మండల పరిధిలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ ప్రభావతి పెంటన్న, కార్యదర్శి స్వామీ ఆధ్వర్యంలో శనివారం నాడు పారిశుద్ధ్య కార్మికులకు మహిళా.సంఘాలు,అంగన్వాడీ సిబ్బందికి సన్మానం చేసి వారి సేవలను కొనియాడారు.నిత్యం పారిశుధ్య కార్మికులు చేసే సేవలను గుర్తు చేస్తూ వారిని గౌరవించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు మహిళా సంఘాలు పాల్గొన్నారు.ర

# మంచిర్యాల టీజీ ఎన్పీడీసీఎల్, లో ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు



**మంచిర్యాల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ :** మంచిర్యాల విద్యుత్ డివిజన్.టౌన్ 1.సెక్షన్ లో పని చేస్తున్న.ఏఈ.సంధ్యారాణి,సబ్ ఇంజనీర్ లు నాగ శ్వేత,ఆశ రాణి, తిరుమలేశ్వరిలను ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించి,షీల్డ్ అందజేసారు.ఈ కార్యక్రమంలో ఏడి వేణుగోపాల్,సబ్ ఇంజనీర్.ప్రీతం మంచిర్యాల.టౌన్ 3ఏ ఈ శ్రీనివాస్,ఎస్ఎల్ఐ ప్రభాకర్, ఎల్ఐ లక్ష్మణ్,లైన్ మెన్స్ రమేష్,ముత్తయ్య,శంకర్,శ్రీనివాస్,బద్రి మల్లయ్య,సంకేష్–వినోద్, తిరుపతి అసిస్టెంట్ లైన్ మెన్స్,నరేష్,సుజన్,రాజశేఖర్,అన్సర్ పాషా,రాజు,గట్టయ్య జూనియర్ లైన్ మెన్.వేణుగోపాల్ సబ్‌స్టేషన్ ఆపరేటర్లు.ప్రకాష్,ఎస్ఎల్అయుబ్ఖాన్,సెక్షన్‌స్టాఫ్ పాల్గొన్నారు

# సంగారెడ్డి 11వ తేదీన తారా డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా




**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టిమాణిక్యం:**సంగారెడ్డి లోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 11వ తేదీన ఉదయం పదిగంటల నుంచి జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ రత్న ప్రసాద్. ఎమ్మెస్ ఎన్ కంపెనీలో జూనియర్ ఎగ్జిక్యూటివ్ ట్రైనింగ్ పోస్టుల కోసం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బీఎస్సీ ఎంఎస్సీ అర్హత ఉండి కెమిస్ట్రీ సబ్జెక్టు చదివిన వాళ్ల అర్హతలను బట్టి ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి పోస్టుల కోసం నిరుద్యోగ యువకులు అందరూ అర్హులందరూ రావాలని ఆయన సూచించారు.

# నాగారం మాజీ వర్డ్ సభ్యులు సాయినాథ్ గౌడ్ ని కలిసినా నాగారం పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ



**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/:**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీలో నూతనంగా ఏర్పడిన నాగారం ఓల్డ్ విలేజ్ డివిజన్ పాస్టర్స్ ఫెలోషిఫ్ కమిటీ సభ్యులు,నాగారం మాజీ వార్డ్ మెంబర్ సాయినాథ్ గౌడ్ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించినా నూతన కమిటీని సభ్యులు. ఈ సందర్భంగా సాయినాథ్ గౌడ్ మాట్లాడుతూ సమస్యలు వచ్చినప్పుడు క్రైస్తవులందరూ ఏకమై సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నివేళలా నా సహాయ సహకారాలు ఉంటాయన్నారు. క్రైస్తవుల మరియు క్రైస్తవ సంఘాల సంక్షేమం కొరకు ఈ కమిటీ నీ ఏర్పాటు చేసుకోవడం పట్ల సంతోషం వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ బి.ఇజ్రాయిల్, వైస్ ప్రెసిడెంట్ కే శాంసన్,జనరల్ సెక్రెటరీ కె.రాజేష్, జాయింట్ సెక్రెటరీ ఏ నరేష్,ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ జేమ్స్ రతన్, శ్యాంసుందర్ లు పాల్గొన్నారు.

## చౌటకూర్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చౌటకుర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి మార్చ్ 8 :**మండల కేంద్రం చౌటకూర్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998- 99 బ్యాచ్ పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు శనివారం ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకున్నారు

26ఏళ్ల తర్వాత నాడు ఒకే పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులందరూ చదివిన బడిలోనే కలుసుకొని సంబరాలు జరుపు కున్నారు నాడు విద్య బుద్ధులు నేర్పిన అలనాటి గురువులు నారాయణ దిగంబర్ రామకృష్ణ సాయిబాబా కృష్ణారెడ్డి లను పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి మెమోటోలను అందజేశారు.

## సంగారెడ్డి పట్టణంలో కట్టమైసమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తి అరెస్ట్



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీమానిక్యం:**సంగారెడ్డి పట్టణంలోని వినాయక సాగర్ చెరువు కట్టపై కట్ట మైసమ్మ విగ్రహాన్ని తాగిన మైకంలో ధ్వంసం చేసిన రాజంపేటకు చెందిన సంగీతం బుక్ చేయను అరెస్టు చేసినట్లు డిఎస్పి సత్తయ్య గౌడ్ తెలిపారు. సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు బుక్ చెప్పను అరెస్టు చేసిన రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ రమేష్ పాల్గొన్నారు.

## మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి...కౌన్సిలర్ గూడూరు సబితా అంజనేయులు గౌడ్..





**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/:**మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ 6వవర్డ్ లో అంతర్జీతీయ మహిళా దినోత్సవం సంధర్భంగా కాలనీ వాసులు కౌన్సిలర్ సబితా ఆంజనేయులు గౌడ్ నీ శాలువతో సన్మానించి, మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.వర్డ్ నూ అన్నీ విధాల అభివృద్ధి చేసినందుకు కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు.గూడూరు సబితా ఆంజనేయు లు గౌడ్ మాట్లాడుతూమహిళలు అన్నిరంగాల్లో రాణించాలి అని,మహిళల అభివృద్ధి కుటుంబం అభివృద్ధి చెందుతుంది అని అన్నారు.ఎల్లప్పుడూ నాగారం మున్సిపాలిటీ ప్రజలకు సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు.

అలాగె నాగారం మున్సిపాలిటీ ప్రజలకూ,మహిమానులకు అంత ర్జాతీయ మహిళాదినోత్సవ శుభాకాంక్షలుతెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ లో ఘనంగా మహిళా దినోత్సవం

**మహిళలు అని రంగాలలో రాణించాలి:రెడ్డి శెట్టి నాగరాణి గుప్తా**



**జవహర్ నగర్,వాస్తవ తెలంగాణ న్యూస్:** మహిళలు అన్ని రంగాలలో రాణించాలనీ జవహర్ నగర్ డిప్యూటీ మేయర్ సతీమణి రెడ్డి శెట్టి నాగరాణి గుప్తా అన్నారు. శనివారం మహిళా దినోత్సవం సందర్భంగా మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ నగరపాలక సంస్థ పరిధిలోని మోహన్ రావు కాలనీ లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ పాల్గొని స్థానిక మహిళలతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 8వ డివిజన్ మహిళలు రాధిక,రజిత,భారతి,వసంత, మౌనిక,హారిక, బాలమణి,రాధిక,పద్మ ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి-మోకిల రోడ్డుపై రాస్తా రోకో





**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్:**శంకర్ పల్లి మండలం, టంగుటూర్‌లో శనివారం తెల్లవారుజామున విషాదం చోటుచేసుకుంది. రంగారెడ్డి జిల్లా, శంకర్ పల్లి మండలం టంగుటూరు గ్రామానికి చెందిన బద్దం శంబారెడ్డి (50) శుక్రవారం అర్ధరాత్రి గ్రామంలో సినిమా షూటింగ్ జరిగే చోట కరెంట్ షాక్ తో మృతి చెందాడు.సినిమా షూటింగ్ కోసం లొకేషన్ చూపిస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది.గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తమకు తెలియకుండా శవాన్ని గ్రామం నుంచి ఎలా తరలిస్తారని గ్రామస్తులు పోలీసులతో వాగ్వాదానికి చోటు చేసుకుంది.గండిపేట నాలుగు లైన్ల రహదారిపై మోకిలా వద్ద శనివారం టంగుటూరు గ్రామస్తులు రాస్తారోకో నిర్వహించారు. గ్రామస్తులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా శవాన్ని చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మోకిలలో రాస్తారోకోకు దిగారు.శంకర్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు. మోకిల పోలీస్ స్టేషన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు.తమకు తెలియకుండా శవాన్ని గ్రామం నుంచి ఎలా తరలిస్తారని గ్రామస్తులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు.గ్రామస్తులతో పాటు కుటుంబ సభ్యులు,మహిళలు యువకులు పెద్ద ఎత్తున రోడ్డుపై బైఠాయించారు.శంకర్ పల్లి వైపు, గండిపేట హైదరాబాద్ వైపు వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.అసలు శంభా రెడ్డి ఎలా మృతి చెందాడు తెలపాలని డిమాండ్ చేశారు.కుటుంబ సభ్యులకు తెలియకుండా మృతదేహాన్ని మార్చురీకి ఎలా తరలించారంటూ కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు.రోడ్డుమీద బైఠాయించిన ఆందోళన కారులను అక్కడి నుండి పంపించేసేందుకు పోలీసులు ప్రయత్నించారు. దీంతో పోలీసులకు గ్రామస్తులకు మధ్య వాగ్వివాదం చెలరేగింది. పోలీసులు సినిమా వాళ్ళతో కుమ్మక్కైయ్యారంటూ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. శంబారెడ్డి ఎలా మరణించాడు అనేది తేలాలంటూ గ్రామస్తులు డిమాండ్ చేశారు. శంభారెడ్డిని హత్య చేశారంటూ గ్రామస్తులు ఆరో పిస్తూ ఉన్నారు. సినిమా షూటింగ్ నిర్వహించిన నిర్వాహకులు వెంటనే స్పాట్ కు రావాలని గ్రామ స్తులు డిమాండ్ చేశారు. సినిమా వాళ్లు వచ్చేంత వరకు

ధర్నా కొనసాగిస్తామని గ్రామస్తులు రోడ్డు మీద బైఠాయించారు. సంఘటన స్థలానికి చేరుకున్న చేవెళ్ల ఎంపీ కొండ మోకిలా వద్ద టంగుటూరు గ్రామస్తులు రాస్తారోకో చేస్తున్న విషయం తెలుసుకున్న చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి మోకిలా పోలీస్ స్టేషన్ కు చేరుకున్నాడు. సంఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. బాధ్యత కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని టంగుటూరు గ్రామస్తులు ఎంపీని కోరారు. ఆయన వెంట చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం శంకరపల్లి మండల బిజెపి నాయకులు తోబాటు ఆయా పార్టీల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జీడిమెట్ల పోలీస్ స్టేషన్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు






**సీఐ మల్లేశం**

**కుత్బుల్లాపూర్,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు:** కుత్బుల్లా పూర్ నియోజకవర్గ పరిధిలోని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సీఐ మల్లేశం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహిళ సిబ్బందిని సీఐ మల్లేశం శాలువాతో సత్కరించి మెమెంటోలు అందజేశారు. అనంతరం స్టేషన్లో పనిచేస్తున్న హౌస్ కీపింగ్ మహిళలకు చీరలు, బహుమతిగా ఇచ్చారు. ఈ సందర్భంగా జీడిమెట్ల సీఐ మల్లేశం మాట్లాడుతూ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.సమాజంలో ప్రతి పురుషుడు మహిళలను అన్ని రంగాలలో గౌరవించినప్పుడే సమాజంలో శాంతి విరజిల్లుతుందని జీడిమెట్ల సిఐ మల్లేశం అన్నారు. అదేవిధంగా జీడిమెట్ల డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ కనకయ్య, మాట్లాడుతూ మహిళలు తల్లిగా, చెల్లిగా, భార్యగా, కూతురుగా ఉంటూ ఇంటిలోనూ, బయట సేవలందిస్తున్నారని కొని ఆడారు. అటువంటి స్త్రీ పట్ల సమాజం లో ప్రతి ఒక్కరూ గౌరవంతో మెలగాలని సూచించారు. మహిళ లు ప్రతి ఒక్క రంగంలో పాల్గొనేలా వారిని ప్రోత్సహించా లన్నారు. అప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుం దని అన్నారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ కనకయ్య, ఎస్సైలు ప్రేమ్ సాగర్,నాయుడు, సత్యనారాయణ,శ్యాంబాబు,రామ్ చంద్రయ్య,మహిళ ఎస్సై తేజశ్రీ, కానిస్టేబుల్ రమేష్ పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు:**శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజుల రామారం తిరుమల హిల్స్ కాలనీ వారు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొని మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లా పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి. అనంతరం తిరుమల హిల్స్ కాలనీ రోడ్లు మరియు కాలనీ మౌలిక సదుపాయాల సమస్యలు పరిష్కరిం చాలని కాలనీ వారు విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ప్రజలందరికీ ప్రతిరోజు అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మరియు తిరుమల హిల్స్



కాలనీ అధ్యక్షులు గంగుల అంజలి యాదవ్, రాఘవ,సాంబ శివ రావు,రాజు,అశోక్,మౌనిక,ప్రసన్న,స్వాతి,సంధ్య, శ్రీదేవి,రోహిణి, మహాదేవపురం కాలనీ అధక్షులు వెంకట్ రెడ్డి, రామ్ చందర్



రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, దేవేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎండీ లాయక్, అజయ్,గఫ్ఫార్ ,చాంద్, శ్రీనివాస్, చారీ ,మహేష్ పాల్గొన్నారు

# మహిళలు తమహక్కుల పై అవగాహన కలిగి ఉండాలి

**మాజీ మేయర్ శాంతి,మాజీడిప్యూటీ మేయర్ శ్రీనివాస్.**
**ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు.**

**వాస్తవ తెలంగాణ -కప్రా జవహర్ నగర్:**మహిళలు సమాజం పట్ల అవగాహనతో పాటు తమ హక్కులపై కూడా అవగాహన కలిగి ఉండాలనీ జవహర్ నగర్ మాజీ మేయర్ దొంత గాని శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్త అన్నారు.శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు సేవా కార్యక్రమాలు గుర్తు చేస్తూ వారిని సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ మహిళలు విద్యను అభ్యసించడంతో పాటు ఆత్మవిశ్వాసంతో సమాజంలో ముందుకు వెళ్లాలని, సామాజిక మధ్యమాల ద్వారా




మంచి చెడులను గ్రహిస్తూ సమాజంలో తూర్పు వారిని, కుటుంబాలలో మంచి మార్పులు తీసుకొచ్చే మిస్సులు కోవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అన్నారు అమ్మాయిలు అబ్బాయిలు అని తేడా లేకుండా చిన్ననాటి నుండి అమ్మాయిలను ప్రోత్సహించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ రాష్ట్ర మహిళ సెక్రెటరీ అనంత లక్ష్మి,ఎస్సీ సెల్ మేడ్చల్ కన్వీనర్ గండి సునీత,జవహర్ నగర్ మహిళ కార్పొరేషన్ అధ్యక్షురాలు చింత విజయ,మాజీ కార్పొరేటర్ లక్ష్మి, మరగొని నాగమణి, ప్రేమల శ్రీనివాస్, మహిళా నాయకురాలు శ్రీదేవి,ఆశ వర్కర్లు రేణుక విమల విజయ దివ్య అనుష అనసూయ శాంతి, రేణుక, కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కొంపల్లి మల్టి పర్పాస్ కమ్యూనిటి హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు:** శనివారం కొంపల్లి మున్సిపల్ పరిధి లోని కొంపల్లి మల్టిపర్పాస్ కమ్యూనిటి హాల్ నందు మహిళా సిబ్బంది అందరు మహిళా దినోత్సవం సంబరాలు జరుపుకోవటం జరిగింది. కొంపల్లి పట్టణ మహిళ సమైక్య ద్వారా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవటం జరిగింది. ఇందులో బగంగా వివిధ రంగాల నుండి అనగా మహిళ న్యాయవరాలనుండి ఒకరు, ప్రభుత్వ ఉపాధ్యాయులు నుండి ఒకరిని, మాజీ వార్డు సభ్యులును మహిళ సంఘాల ద్వారా సన్మానించడం జరిగింది. మరియు వివిధ పటశాల విధ్యార్దులు సాంస్కృతిక కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ విధ్యార్దులను కొంపల్లి మునిసిపల్ ప్రత్యేక అధికారి ఎ.చంద్ర మోహన్ శాల్వలతో సన్మానించి మేమంటోలు అందచే సారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారి ఎ.చంద్ర మోహన్ , మున్సిపల్ కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి, డిప్యూటీ ఇంజనీర్ ఆర్. నరేష్, మేనేజర్ యస్. వెంకటేశం, మాజీ మహిళ కౌన్సిలర్లు, మహిళ డాక్టర్లు, అర్పిలు, అంగన్వాడి టీచర్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

